# అమీన్‌పూర్ అభివృద్ధిపై హరీష్ రావుతో కాట సునీత రాజేష్ గౌడ్ భేటీ

**అమీన్‌పూర్, మార్చి 06: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని పలు కీలక అభివృద్ధి అంశాలపై చర్చించేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కాట సునీత రాజేష్ గౌడ్ శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్‌లో నెలకొన్న ప్రజా సమస్యలు, పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘంగా చర్చించారు.

**అమీన్‌పూర్ పురోగతిపై సునీత రాజేష్ గౌడ్ వివరణ:**

ఈ భేటీలో కాట సునీత రాజేష్ గౌడ్ మాట్లాడుతూ అమీన్‌పూర్ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను హరీష్ రావు గారి దృష్టికి తీసుకెళ్లారు: మౌలిక సదుపాయాల కల్పన: అమీన్‌పూర్ జిహెచ్ఎంసి లో కొత్తగా ఏర్పడిన కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యం మరియు అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని కోరారు.ప్రజా సంక్షేమం: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమీన్‌పూర్‌కు మంజూరైన నిధులు, అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగేలా పార్టీ తరపున



ఒత్తిడి తీసుకురావాలని విన్నవించారు.

ప్రజల పక్షాన పోరాటం: మున్సిపల్ పరిధిలోని సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడంలో స్థానిక యంత్రాంగం చురుగ్గా వ్యవహరించేలా చూడాలని పేర్కొన్నారు.

**హరీష్ రావు గారి దిశానిర్దేశం:**

సునీత రాజేష్ గౌడ్ వివరించిన అంశాలపై హరీష్ రావు సానుకూలంగా స్పందిస్తూ కార్యకర్తలకు, నాయకులకు ధైర్యం చెప్పారు:"అమీన్‌పూర్ జిహెచ్ఎంసి అభివృద్ధికి గత ప్రభుత్వంలో మనం ఎంతో కృషి చేశాం. ఇప్పుడు కూడా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి." అని సూచించారు. అమీన్‌పూర్ ప్రజల గొంతుకగా నిలిచి, స్థానిక సమస్యలపై మున్సిపల్ అధికారులను ఎప్పటికప్పుడు ప్రశ్నించాలని, పార్టీ నుంచి పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పనులు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.అమీన్‌పూర్ జిహెచ్ఎంసి స్థాయిలో పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సేవకు సునీత రాజేష్ గౌడ్ చేస్తున్న కృషితో హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు.

# వేసవి కాలం వచ్చింది నీటిని వృధా చేయకండి,ఆకుల సుఖేందర్ చేగుంట 14వ వార్డు నెంబర్

**చేగుంట ఫిబ్రవరి 6 మెదక్ టుడే న్యూస్**



చేగుంట పట్టణంలో నివిసిస్తూ ఉన్న ప్రతిఒక్కరికి విన్నపం వేసవికాలం వచ్చినందున ప్రతి ఒక్కరు నీటి విషయంలో జాగ్రత్తలు పాటించవలసిందిగా మనవి , భూగర్భ జలాలు వేసవికాలంలో అడుగంటుతాయి అన్న విషయం తెలిసింది. కావున ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించ డమే కాకుండా ఎండాకాలం ముగిసేంతవరకు నీటిని జాగ్రత్తగా వాడుకుందాం అలాగే ఈ ఎండాకాలంలో పశు పక్షాలు నీటి కోసం అలమటిస్తాయి కావున మన ఇంటి సమీపంలో చిన్న చిన్న తొట్లల్లో నీటిని ఉంచడం వల్ల పక్షులు గాని పశువులుగా ని రక్షించిన వారమవుతాం దయచేసి ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వాడుకుందాం.

# బొంతపల్లి వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఆహ్వానం.. 'గోల్డ్ మ్యాన్'కు ఆహ్వాన పత్రిక అందజేత

**గుమ్మడిదల మార్చి :06(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి వీరభద్రగూడెంలో వేంచేసియున్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి నవాహ్నిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతోంది. ఈ ఉత్సవాల్లో భాగంగా, శివసాయి ఎంటర్ప్రైజెస్ అధినేత మరియు ప్రముఖ సామాజిక కార్యకర్త కొండా విజయ్ కుమార్ (గోల్డ్ మ్యాన్) ని ఆలయ ధర్మకర్తలు మరియు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.ఆహ్వాన పత్రిక అందజేతఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు విజయ్ కుమార్ కి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి, స్వామి వారి కళ్యాణోత్సవం మరియు రథోత్సవ విశేషాలను వివరించారు. మార్చి 8వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరిగే ఈ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.బ్రహ్మోత్సవాల ముఖ్య ఘట్టాలు:ఆహ్వాన పత్రిక ప్రకారం ఈ క్రింది రోజుల్లో ప్రధాన ఉత్సవాలు న్విహించనున్నారు:మార్చి 12 (గురువారం రాత్రి): శ్రీ స్వామి వారి అగ్నిగుండం మహోత్సవం.మార్చి 13 (శుక్రవారం ఉదయం 11:45కు): శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవం.మార్చి 14 (శనివారం రాత్రి): శ్రీ స్వామి వారి వైభవ రథోత్సవం.భక్తులకు విజ్ఞప్తిమార్చి 8 నుండి 20 వరకు భక్తులకు అగ్నిగుండాలు వేయుటకు వీలుండదని, కేవలం దేవస్థానం వారు నిర్ణయించిన



సమయంలోనే మొక్కుబడులు చెల్లించుకోవాలని ఆలయ అధికారులు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# భారతీ నగర్ డివిజన్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి!





**రామచంద్రాపురం, మార్చి 06:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి భారతీ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కాలనీ మహిళల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: సింధు ఆదర్శ్ రెడ్డి**

ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి గారు మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో మరియు అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు.

ప్రతిభను చాటాలి: మహిళలు వంటింటికే పరిమితం కాకుండా, అన్ని రంగాల్లోకి వచ్చి తమ అద్భుతమైన ప్రతిభను చాటుకోవాలని ఆమె సూచించారు.


సాధికారత: విద్య, ఉపాధి మరియు సామాజిక రంగాల్లో మహిళలు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆకాంక్షించారు.

మద్దతు: మహిళల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆమె పునరుద్ఘాటించారు.పెద్ద సంఖ్యలో హాజరైన కాలనీ మహిళలుఈ వేడుకల్లో బీఆర్ఎస్ మహిళా నాయకులు రాణి యాదవ్, విజయ, స్వర్ణ జ్యోతి, లత, విజయలక్ష్మి, అరుణ జ్యోతి, సునీత, రాధ, గాయత్రి, తార, చైతన్య తదితరులు పాల్గొని మహిళా శక్తి గురించి ప్రసంగించారు. కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరిపి విజయవంతం చేశారు.

# అమీన్‌పూర్‌లో అక్రమ కట్టడాల పర్వం -- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

**- పర్మిషన్ ఒకటి.. కట్టేది మరొకటి! లాలా బాయ్ కాలనీలో నిబంధనలకు పాతర వేస్తున్న బిల్డర్లు.**






**అమీన్‌పూర్, మార్చి 06(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి అన్నట్లుగా తయారైంది అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని నిర్మాణ రంగం తీరు. జీహెచ్ఎంసీ నిబంధనలను బేఖాతరు చేస్తూ, అధికారుల అండదండలతో అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ముఖ్యంగా లాలా బాయ్ కాలనీలో అనుమతులకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన అంశాలు:అనుమతి నామమాత్రం -- నిర్మాణం భారీగా: అధికారుల నుండి ఒక రకమైన ప్లాన్ అనుమతి తీసుకుని, క్షేత్రస్థాయిలో మాత్రం దానికి పూర్తిగా విరుద్ధంగా అదనపు అంతస్తులు, సెట్ బ్యాక్స్ లేకుండా భవనాలను నిర్మిస్తున్నారు.అధికారుల మౌనం -- అనుమానాలు వెయ్యి: కళ్ళముందే నిబంధనలు ఉల్లంఘిస్తున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున 'మామూళ్ల' పంపిణీ జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్థానికుల ఆందోళన: "టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలు లేకుండా ఇక్కడికి ఎక్కడి నుంచో వచ్చిన బిల్డర్లు ఇంత ధైర్యంగా అక్రమ కట్టడాలు ఎలా కడతారు? అని కాలనీ వాసులుపశ్నిస్తున్నారు.నిబంధనలుగాలికి..నిర్మాణ్థలంలో ఉండాల్సిన కనీస నిబంధనలు పాటించకుండా, రోడ్లను ఆక్రమిస్తూ, పక్కనే ఉన్న ఇళ్లకు ఇబ్బంది కలిగేలా ఈ భవనాలు వెలుస్తున్నాయి. అనుమతి పత్రంలో పేర్కొన్న దానికంటే ఎక్కువ విస్తీర్ణంలో, ఎక్కువ అంతస్తులు నిర్మిస్తున్నా అడిగే నాథుడే కరువయ్యారు.డిమాండ్‌వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, లాలా బాయ్ కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపించాలని, నిబంధనలు ఉల్లంఘించిన భవనాలను కూల్చివేసి, బాధ్యులైన బిల్డర్లు మరియు సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక




**?చేగుంట, మార్చి 06 మెదక్ టుడే నరీ?్యస్** చేగుంట మండల కేంద్రంలోని స్థానిక శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆవరణలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికే 'ఫేర్‌వెల్ పార్టీ' వేడుకలు శుక్రవారం సాయంత్రం కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ప్రముఖ సంఘ సంస్కర్త అయిత పరంజ్యోతి విచ్చేశారు. విద్యార్థులు తమ పాఠశాల ప్రయాణంలో ఎదురైన మధుర జ్ఞాపకాలను, ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా వేదికపై పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం సర్పంచ్ స్రవంతి సతీష్ చేతుల మీదుగా విద్యార్థులకు పదో తరగతి వార్షిక పరీక్షల హాల్ టికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ద్యావ రేణుక లింగమూర్తి, డైరెక్టర్ పులబోయిన నాగరాజు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# రాధమ్మ పెళ్లి



అప్పట్లో మరెందుకో పదో తరగతి కాగానే పెళ్లిళ్లు చేసేవారు. పోనీ 'ఫెయిల్ అయితే నీ పెళ్లి చేస్తా చూడు' అన్నట్లు కూడా కాదు. పాసైనా చేసేవారు. చక్కగా చదువుకుంటూ, స్నేహితులతో ముచ్చట్లు చెప్పుకొంటూ, నచ్చిన ఆటలు ఆడుకుంటూ, వచ్చిన సిన్మాలు చూసుకుంటూ ఉంటే.. ఈ పెద్దవాళ్లున్నారు చూసారూ, మహా సాడిస్టులు. ఏదో కొంపలు మునిగిపోయినట్టు గబగబా ఎవడ్నో ఒకడ్ని వెతికి తెచ్చి పెళ్లి చేసేవారు. అవి ముమ్మాటికీ బాల్యవివాహాలే!ఎనిమిదో తరగతి దాకా నాకు క్లోజ్ ఫ్రెండ్స్ అంటూ ఎవరూ లేరు. అందరితోనూ నేను బాగానే ఉండేదాన్ని. పరీక్షల్లో "రమా! అబ్బ ప్లీజ్! ఒక్క ఆన్సర్ చెప్పవానబ్బా!" అన్నవాళ్లందరికీ జవాబులు చెబుతూ ఉండేదాన్ని. ముఖ్యంగా ఇన్విజిలేటర్ సార్ డోర్ దగ్గర చాయ్ తాగుతూ ఉన్న సమయంలో సైగలు, గుసగుసల ద్వారా ఆబ్జెక్టివ్ టైపు జవాబులు మొత్తం చెప్పేదాన్ని. సార్ వచ్చి "ఏందమ్మా! ఇది పరీక్ష అనుకుంటున్నవా! రేడియోల ప్రశ్నలు జవాబుల ప్రోగ్రాము అనుకుంటున్నవా!" అని లబలబ మొత్తుకునేవాడు. అలా 'అందరూ మనవాళ్లే!' అనే సినిమా నడిచేది.అయితే.. నాకు నైంత్ క్లాస్ నుండీ రాధ, శ్యామల బాగా దగ్గరి స్నేహితులయ్యారు. అందులోనూ రాధ వాళ్లిల్లు మా ఇంటికి వెళ్లే దారిలోనే గనుక దాదాపు వారానికి రెండుసార్లు వాళ్లింటికి వెళ్లాల్సి వచ్చేది. వెళ్లాల్సి వచ్చేది అని ఎందుకు అన్నానంటే.. తను వాళ్లింటి దగ్గర ఆగగానే నేను ముందుకు వెళ్తుంటే.. "రమా ప్లీజ్! ఇంటికొచ్చి పోరాదే!" అని బతిమిలాడేది.

"అరె! ఇప్పటిదాంక కల్సే ఉన్నం కద! ఇంటికి పొయ్యి హోమ్‌వర్క్ చేసుకోవాలె" అనేదాన్ని. "ఏం హోమ్‌వర్క్‌లే! అయిన నువ్వు ఎంతల జేస్తవ్? అర్ధగంటల గుంజి పడేస్తవు! నీకు కష్టమా! రారాదూ!" అనేది. అప్పటికే నా మనస్సు ఎండలో పెట్టిన ఐస్‌ఫ్రూట్‌లాగా కరగడం మొదలయ్యేది. "అట్ల గాదు గని.. ఫెయిర్ నోట్‌బుక్ తెచ్చుకోలే. మా ఇంట్ల కూడా ఎదురుచూస్తుండొచ్చు. నేను పోత!" అనేదాన్ని కొంచెం మొహమాటంగా. "అబ్బ ప్లీజ్! రావోయ్! అయిదే నిమిషాలు కూచొని పోదువు" అని వదలకపోయేది. అలా వారానికి రెండు మూడుసార్లు వాళ్లింట్లో అరగంటో, గంటో గడిపేదాన్ని.మేమెప్పుడూ కలిసి సినిమాలకు వెళ్లలేదు. అప్పట్లో సొంతంగా షాపింగ్ చేసే అవకాశం మా ఊర్లో పెద్దగా లేదు. స్కూల్ పాఠాల గురించో, మా క్లాస్‌మేట్స్ గురించో మాత్రమే కాసేపు మాట్లాడుకునేవాళ్లం. కాఫీలు, టీలు కూడా అలవాటు లేదు. వాళ్లమ్మ అప్పుడప్పుడూ ఏ పల్లికాయో, అటుకులో, చేగోడీలో పెట్టేది. నాకు ఎందుకో బాగా మొహమాటంగా అనిపించేది. నేను తిననంటే రాధ ఊరుకునేది కాదు. ఎంతసేపు కూచున్నా మళ్లీ నేను వచ్చేటప్పుడు తను దిగులుగా మొహం పెట్టేది. మేము అతిగా మాట్లాడుకోక పోయినా ఎందుకో బాగా దగ్గరి స్నేహితులం అయిపోయాం.మేమిద్దరం కలిసి ప్రభాకర్ ఫొటో స్టూడియోకు వెళ్లి ఒక ఫొటో తీసుకున్నాం కూడా. తనకు మెడలో హంసల లాకెట్‌తో ఒక బంగారు గొలుసు ఉండేది. నాకు ఏమీ లేదని ఆ రోజు ఒక పూసల దండ నా మెడలో వేసింది. ఆ ఫొటో ఇప్పటికీ నా దగ్గర ఉంది. రాధ ఇంటర్‌లో జాయిన్ అవలేదు. నేను కాలేజీలో చేరాక ఊరికొచ్చినప్పుడల్లా తనను కలుస్తూండేదాన్ని. చలికాలం సెలవులప్పుడు తనకు పెళ్లిసంబంధాలు చూస్తున్నారనీ, ఒక సంబంధం దాదాపు ఖాయమయ్యేట్టుగా ఉందనీ చెప్పింది. తను నాకంటే రెండేళ్లు పెద్దది. అయినా కూడా అప్పుడే పెళ్లా!? అనిపించింది."నీకు ఆయన నచ్చాడా?" అడిగాను. నాకు అలాంటి సంభాషణలు అలవాటు లేవు. "మనను ఎవరు అడుగుతరే?" నవ్వింది. ఇన్నేళ్లయినా ఆ మాట నాకు బాగా గుర్తుంది. అవును.. అప్పట్లో 'అబ్బాయి నచ్చాడా?!' అని ఆడపిల్లల్ని ఎవరూ అడిగేవారు కాదనుకుంటా. అబ్బాయికి నచ్చితే చాలు. "మా దాంట్ల అందరు బిజినెస్‌లనే ఉంటరు. నాకు మటుకు బాగ చదువుకోని ఉద్యోగం చేసేటోడు కావాల్నని చెప్పిన. ఆ మాటయితే మా నాన విని అట్లనే ఎతికిండు" అన్నది. ఆయన ఇంజినీరింగ్ చేసి గవర్నమెంట్ జాబ్ చేస్తున్నాడట. రాధ కోరిక తీరినందుకు సంతోషమే గానీ, ఎందుకో తను పెళ్లి చేసుకుని వెళ్లిపోతుందంటే చెప్పరానంత బాధ కలిగింది.ఆ ఎండాకాలంలోనే తన పెళ్లి. ఇంటికొచ్చాక అన్నం కూడా తినబుద్ధి కాలేదు. దిగులుగా ఉంటే అమ్మ ఏమిటని అడిగింది. విషయం చెప్పాను. "ఒక వయసొచ్చినాక ఆడిపిల్లలకు పెండ్లి జేసి అత్తగారింటికి పంపాల్నని ఎవరైనా తొందర పడుతరు. తను గూడ చదువుకుంట లేదు గద! నువ్వు కాలేజీకి వేరే ఊరికి పోతవు గానీ, రాధ మటుకు నువ్వు ఒచ్చినప్పుడల్లా కలువడానికి పెళ్లి చేసుకోకుండా అట్నే ఉండాల్నా?" అంది నవ్వుతూ. నన్ను టీజ్ చేయడానికి అన్నా కూడా నాకు ఉక్రోషం వచ్చింది."నేనేం అట్ల అనలేదు. ఇంక కొన్నేండ్లు అయినాక జేసుకుంటే బాగుండు" నాకేమీ పాయింట్ నాకు అలాంటి సంభాషణలు అలవాటు లేవు. "మనను ఎవరు అడుగుతరే?" నవ్వింది. ఇన్నేళ్లయినా ఆ మాట నాకు బాగా గుర్తుంది. అవును.. అప్పట్లో 'అబ్బాయి నచ్చాడా?!' అని ఆడపిల్లల్ని ఎవరూ అడిగేవారు కాదనుకుంటా. అబ్బాయికి నచ్చితే చాలు. "మా దాంట్ల అందరు బిజినెస్‌లనే ఉంటరు. నాకు మటుకు బాగ చదువుకోని ఉద్యోగం నాకు అలాంటి సంభాషణలు అలవాటు లేవు. "మనను ఎవరు అడుగుతరే?" నవ్వింది. ఇన్నేళ్లయినా ఆ మాట నాకు బాగా గుర్తుంది. అవును.. అప్పట్లో 'అబ్బాయి నచ్చాడా?!' అని ఆడపిల్లల్ని ఎవరూ అడిగేవారు కాదనుకుంటా. అబ్బాయికి నచ్చితే చాలు. "మా దాంట్ల అందరు బిజినెస్‌లనే ఉంటరు. నాకు మటుకు బాగ చదువుకోని ఉద్యోగం చేసేటోడు కావాల్నని చెప్పిన. ఆ మాటయితే మా నాన విని అట్లనే ఎతికిండు" అన్నది. ఆయన ఇంజినీరింగ్ చేసి గవర్నమెంట్ జాబ్ చేస్తున్నాడట. రాధ కోరిక తీరినందుకు సంతోషమే గానీ, ఎందుకో తను పెళ్లి చేసుకుని వెళ్లిపోతుందంటే చెప్పరానంత బాధ కలిగింది.ఆ ఎండాకాలంలోనే తన పెళ్లి. ఇంటికొచేసేటోడు కావాల్నని చెప్పిన. ఆ మాటయితే మా నాన విని అట్లనే ఎతికిండు" అన్నది. ఆయన ఇంజినీరింగ్ చేసి గవర్నమెంట్ జాబ్ చేస్తున్నాడట. రాధ కోరిక తీరినందుకు సంతోషమే గానీ, ఎందుకో తను పెళ్లి చేసుకుని వెళ్లిపోతుందంటే చెప్పరానంత బాధ కలిగింది.ఆ ఎండాకాలంలోనే తన పెళ్లి. ఇంటికొదొరకలేదు. "ఎప్పుడు జేసుకోవాలె? నువ్వు ఆగుతరా?" అమ్మ నవ్వులో కొంటెతనం తెలిసినా నాకు జవాబు తెలియలేదు. మొత్తానికి రాధ వేడుకలు, కానుకలు, మర్యాదల మధ్య కోలాహలంగా జరిగింది ఆ పెళ్లి. కొన్ని ఆచారాలు నాకు అస్సలు నచ్చలేదు. అప్పగింతలై రాధ వాళ్లాయన చేయి పట్టుకుని వెళ్లిపోతుంటే దుఃఖం వచ్చింది.ఇంటికొచ్చి బాగా ఏడుస్తుంటే అమ్మ చాలాసేపు ఓదార్చింది. "పిచ్చిదానా! ఎందుకేడుస్తున్నవే? తను మధ్యమధ్య ఇక్కడికి ఒచ్చినప్పుడు కలువొచ్చు. ఉత్తరాలు రాసుకోవచ్చు. మనసుంటే మార్గం ఉంటది" అంటూ ఎన్నో ముచ్చట్లు, జోకులు చెప్పి నవ్వించింది. ఒక పెళ్లిలో అన్ని తతంగాలు ఉంటాయని అప్పుడే తెలిసింది. ఆ తరువాత చాలారోజుల దాకా వాళ్లింటి ముందు నుంచి వెళ్తుంటే బాధ కలిగేది. ఒక పెద్ద ఉత్తరం రాసి తనకిచ్చాను. తను నా ఆటోగ్రాఫ్ బుక్‌లో ఏదైనా రాయమంటే వాళ్ల చిన్నాన్నను అడిగి ఆయన చేత రాయించింది.ఆ ఉద్వేగం కొన్నాళ్లకు మెల్లమెల్లగా తగ్గిపోయింది. ఇప్పటికీ ఎప్పుడైనా ఫోన్లో మాట్లాడుకుంటాం. కలిసినప్పుడు కబుర్లు చెప్పుకొంటాం. తను ఆనందంగా ఉంది. తన కొడుకూ, కోడలూ హైదరాబాద్‌లో డాక్టర్లు. కూతురూ, అల్లుడూ అమెరికాలో ఇంజినీర్లు. అయినా, బాలగంగాధర తిలక్ అన్నట్లు 'ఆ రోజుల్ని తలచుకున్నప్పుడల్లా ఆనందంలాంటి విచారం కలుగుతుంది' అదంతే

# అమీన్‌పూర్‌లో ఎమ్మార్వో 'మెరుపు దాడి'.. స్వయంగా రంగంలోకి దిగి రెండు బోరు బండ్ల సీజ్!





**అమీన్‌పూర్ మార్చి : 06(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ మండల పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా బోర్లు వేస్తున్న వారిపై రెవెన్యూ యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. అమీన్‌పూర్ ఎమ్మార్వో వెంకటేష్ స్వయంగా రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టారు.చక్రపురి కాలనీలో ఎమ్మార్వో హల్‌చల్అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీలో ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా బోర్లు వేస్తున్నారని సమాచారం అందడంతో ఎమ్మార్వో వెంకటేష్ తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేశారు. అక్కడ నిబంధనలకు విరుద్ధంగా బోరు డ్రిల్లింగ్ నిర్వహిస్తున్న రెండు బోరు బండ్లను గుర్తించి, వాటిని అక్కడికక్కడే సీజ్ చేయించారు.బిల్డర్లకు ఘాటు హెచ్చరికలుఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ, అమీన్‌పూర్ పరిధిలో భూగర్భ జలాల అక్రమ వినియోగాన్ని ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు.కఠిన చర్యలు: ఎలాంటి పర్మిషన్లు లేకుండా బోర్లు వేస్తే ఖచ్చితంగా వాటిని సీజ్ చేసి క్రిమినల్ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.భారీ జరిమానా: సీజ్ చేసిన బోరు బండ్లకు ప్రభుత్వం తరపున భారీగా నష్టపరిహారం విధిస్తామని, ఆ ఫైన్ చెల్లించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు.బిల్డర్ల ఇష్టారాజ్యం చెల్లదు: అధికారులు నిరంతరం నిఘా ఉంచుతారని, అనుమతులు లేకుండా పనులు చేసే బిల్డర్లకు ఈ ఘటన ఒక హెచ్చరిక కావాలని ఆయన పేర్కొన్నారు.చట్టాన్ని ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడే వారిపై విచక్షణ లేకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా సహకరించి ఇలాంటి అక్రమాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎమ్మార్వో కోరారు..

# అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన కొలంపల్లి సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి

**చేగుంట మార్చ్ 6 మెదక్ టుడే న్యూస్**



చేగుంట మండలశీ పొలంపల్లి గ్రామ శివారులో మెదక్ చేగుంట వెళ్లే రహదారి పక్కన02/03/2026 రోజున గుర్తుతెలియని ఒక వ్యక్తి మృతి దేహాన్ని గమనించిన గ్రామ ప్రజలు సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి దృష్టికి తెలుపగా మృతి దేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సుమారు4 నాలుగు రోజుల నుండి ఈరోజు వరకు అన్ని కోనాల్లో దర్యాప్తు చేసి అనాధ మృత దేహంగా గుర్తించి ఈరోజు ఎస్సై చైతన్య రెడ్డి పొలంపల్లి సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి కి ఈ మృతి దేహాన్ని పంచనామ నిర్వహించి అనాధ మృత దేహానికి అంతక్రియలు నిర్వహించాలని మండల ఉన్నత అధికారులు ఎస్సై తెలిపారు. సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి అనాధ మృత దేహానికి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం పొలంపల్లి గ్రామ శివారులో వైకుంఠ ద్వారంలో సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి గారు అంత్యక్రియలు జరిపించారు. అనంతరంసర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి మాట్లాడుతూ చేగుంట మండలం పరిధిలో ఉన్న ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల యాజమాన్యానికి హెచ్చరిస్తూ భారతదేశంలో ఉన్న ప్రతి పౌరునికి ఏ రాష్ట్రమైనా సరే పని చేసుకునే హక్కు ఉంది రాష్ట్రాల నుండి బీహార్, మహారాష్ట్ర, నేపాల్, యూపీ రాష్ట్రాలు నుండి కంపెనీల అవసరాల కోసం పని చేయించుకోవడం కోసం తెచ్చుకొని కెమికల్, స్టీల్ వివిధ రకాలైన ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలను ఉపయోగించుకొని వారి కంపెనీల అవసరాలు తీరగానే బయటకు నెట్టివేస్తారు వారు మాద్యానికి బానిసగా మారి మతిమతి కోల్పోయి వారు రోడ్లపై బిక్షాటన చేస్తూ ఎలాంటి ఆధారాలు లేకుంట వారు మృతి చెందుతున్నారు.దయచేసి కంపెనీలకు హెచ్చరిస్తూ ఏ పరిధిలోనైనా కంపెనీ ఉంటే ఆ గ్రామం పంచాయతీకి సర్పంచ్ దృష్టికి పంచాయతీ కార్యాలయం ఆఫీసర్ల దృష్టికి సమాచారం ఇచ్చి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కంపెనీ యజమాని పైఉండాలనిప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమాలకు హెచ్చరించారు.ఎక్కడైనా మతిస్థిమితం లేకుండా రోడ్లపై తిరుగుతే స్థానిక గ్రామ శివారుల కనిపిస్తే గ్రామ సర్పంచులకు మండల ఉన్నతాధికారులకు తెలియజేయాలి ని్ందిగా రోడ్లపై తిరిగే ప్రజలకు విజ్ఞప్తిచేయడం జరిగింది.సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి

# గీతంలో రోబోటిక్స్, ఏఐ ల్యాబ్స్ లాంఛనంగా ప్రారంభించిన మహీంద్రా సీనియర్ జీఎం అనిల్ కుమార్.






**పటాన్ చెరు మార్చి :06(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లో రోబోటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లాబొరేటరీని జహీరాబాద్ లోని మహీంద్రా ౘ మహీంద్రా ఆటోమోటివ్ డివిజన్ ప్లాంటు అధిపతి, సీనియర్ జనరల్ మేనేజర్ (తయారీ) అనిల్ కుమార్ మహేంద్రకర్ శుక్రవారం ప్రారంభించారు.స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ ల్యాబ్ భావనను మహేంద్రకర్ ప్రశంసించడమే గాక, పారిశ్రామిక అనువర్తనాలతో విద్యాభ్యాసాన్ని అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నిపుణుల ఉపన్యాసాలు, ఆచరణాత్మక శిక్షణను అందించడానికి మహీంద్రా ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులను కూడా ఇక్కడకు పంపుతామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. తమ పారిశ్రామిక ఉత్పత్తులను స్వయంగా పరిశీలించి, ఉత్పత్తి సంస్థను సందర్శించిన అనుభూతిని సొంతం చేసుకోవడానికి గీతం విద్యార్థులు తమ కర్మాగారాన్ని సందర్శించాలని ఆయన ఆహ్వానించారు.గీతంతో అంకురించిన అనుబంధాన్ని మహేంద్రకర్ గుర్తుచేసుకుంటూ, తమ ప్లాంట్ లో ఫ్యాకల్టీ ఇంటర్న్ షిప్ కోసం గీతం అధికారులు తమను సంప్రదించినప్పుడు, తొలుత ఒకింత విస్మయానికి గురయ్యామని చెప్పారు. రెండు బ్యాచులుగా గీతం అధ్యాపకులు తమ వద్ద శిక్షణ పొందారని, వారికి తమ పరిశ్రమపై లోతైన అవగాహన ఏర్పడడంతో పాటు, మెరుగైన విద్యా దృక్పథాలు వచ్చాయన్నారు. ఇది తమకు కూడా ఉపకరిస్తుందన్న విశ్వాసం వెలిబుచ్చారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, కోర్ ఇంజనీరింగ్ మాజీ డీన్ ప్రొఫెసర్ వి.ఆర్.శాస్త్రి, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి సమక్షంలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. అంతర్ విభాగ అధ్యయనం, ఆవిష్కరణ, పరిశోధనల కోసం ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని వారు విద్యార్థులను ప్రోత్సహించారు.మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం స్థాపించిన ఈ ప్రయోగశాల, రోబోటిక్ వ్యవస్థల రూపకల్పన, ప్రోగ్రామింగ్, నిర్వహణలో విద్యార్థులకు ఆచరణాత్మక అనుభవాన్ని అందించడం ద్వారా రోబోటిక్స్, ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు, స్మార్ట్ తయారీలో ఆచరణాత్మక అభ్యాసం, పరిశోధనలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. శ్రీనివాస్, రోబోటిక్స్–ఏఐ లాబొరేటరీ ప్రొఫెసర్ ఇన్ ఛార్జి డాక్టర్ ఎ.కిరణ్ కుమార్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సంయుక్తంగా సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.సాంకేతిక ఆధారిత విద్య, పరిశ్రమ సంబంధిత నైపుణ్య అభివృద్ధికి గీతం యొక్క నిబద్ధతలో ఈ కొత్త సౌకర్యం మరో ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.

